విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025

# లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - అనంతపురం : లక్ష్య, ముస్కాన్, కయకల్ప లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, జిల్లాలోని వైద్య అధికారులు, సిబ్బంది అందరికీ క్వాలిటీ శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు కార్యాలయంలోని డీఎంఅండ్ హెచ్ఓ ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్, ఈఈ ఏపీఎంఎస్ఐడిసి, ఏడి డ్రగ్, జిల్లా నాణ్యత బృందం,ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏరియా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్లు సిహెచ్సిలు, పీహెచ్సిల మెడికల్ ఆఫీసర్లుతో జిల్లా నాణ్యత హామీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని ఆరోగ్య వ్యవస్థలలో నాణ్యతను నిర్ధారించడం కోసం నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి గురువారం నిర్వహించాలని అన్నారు. వచ్చే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అనంత అభ్యాస్‌లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని పామిడి, గుంతకల్లు ఆసుపత్రులపై వచ్చిన కంప్లైంట్లను వాట్సాప్ ద్వారా డిసిహెచ్ఎస్ దృష్టికి పంపడం జరిగిందని, కళ్యాణదుర్గం సంబంధించిన సమస్యను జనవరి 28 మాసంలో పంపడం జరిగిందని, గుంతకల్లు సంబంధించి అంబులెన్స్ విషయంలో సమస్య ఉందని వాటిపై కూడా ఇంతవరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై మండిపడ్డారు.

అనంతరం ఐఎస్ఓ గుర్తింపు పొందిన డిఎం హెచ్ఓ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడంతో గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు అందించిన సర్టిఫికెట్‌ను డిఎం అండ్ హెచ్ఓ ఈబి దేవికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఈబి దేవి, డిసి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, జిజిహెచ్ఎస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏపీఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా నాణ్యత బృందం అధికారులు స్టీఫెన్, శైలజ, సిహెచ్‌సిలు, పిహెచ్‌సిల మెడికల్ అధికారులు, తదితరసిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ నిధులిచ్చి ఆదుకోవాలి

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని బండ్లపల్లి, పప్పూరు, బొందలవాడ గ్రామాలలో ఉద్యాన పంటలను పరిశీలించి రైతులతో ఏప్రిల్ 8వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రములోని జిల్లా పరిషత్ హాలులో జరిగే రాష్ట్రస్థాయి ఉద్యాన పంటల సధస్సుకు రావాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దఫేధార్ చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ జిల్లా ఉద్యాన పంటలకు అనువైన భూములు ఉన్నాయి కానీ సాగునీటి ప్రాజెక్టుల నిర్వీర్యం వలన చివరి అయుకట్టు వరకు పారక బోరు బావులకు ఊట జలాలు అందక బావులు, బోరుబావులు ఎండిపోయి చాలా ప్రాంతాలలో పండ్ల తోటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వాలు పండ్ల తోటల పెంపకాల కోసం సరిగా సబ్సిడీలు ఇవ్వక వాటిపై దృష్టి పెట్టకపోవడం వలన ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు వచ్చేవరకు నిల్వవుంచుకోని అమ్ముకోవడానికి కోల్డ్ స్టోరేజీలు లేక పంటనష్టము అని తెలిసినా నష్టానికి అమ్ముకోవడం జరుగుతుంది. అందుకోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యల పైడ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండ్లతోట రైతులు కౌలుచేస్తున్న రైతులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్పల రైతు సంఘము మండల కార్యదర్శి,లలితమ్మ,సంజీవరాయుడు, ఈశ్వరయ్య, కుళ్ళాయప్ప, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, బాగ్యమ్మ, నాగవేణి, రాజమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుంతకల్ : పట్టణంలో ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి రాము రాయల్ ,పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ మాట్లాడుతూ గుంతకల్లు అధిక వడ్డీలతో ఫైనాన్స్ కంపెనీలు వేధింపుల విషయంలో బాధితులు నేరుగా తమకు రక్షణ కల్పించాలని సీపీఐ పార్టీ కార్యాలయంకి వచ్చి కోరారు. గుంతకల్లులో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మితిమీరిన వడ్డీల వసూళ్లు, లాక్ డౌన్ ఈ.ఎం.ఐ.ల పేరుతో బాదుతున్న చక్రవడ్డీలపై పోలీస్ వ్యవస్థ నిఘా పెట్టాలని. గుంతకల్లు మండలంలో ఎక్కడైనా వడ్డీ వ్యాపారుల ఫైనాన్స్ సంస్థలు వేధింపులు, అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారి వివరాలు, వివిధ ఫైనాన్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా సీపీఐ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. గుంతకల్లు ప్రాంతంలో స్పందన ఫైనాన్స్,కీర్తన గోల్డ్ ఫైనాన్స్, స్పందన టాటా క్యాపిటల్ ఫైనాన్స్ గ్రామీణ కూటమి ఫైనాన్స్ విన్ కేర్ ఫైనాన్స్ సంస్థ శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ, ఇవేకాక బళ్లారి ఫైనాన్స్ వారం వారం కంతుల, వడ్డీ వ్యాపారులు అధిక వడ్డిలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్లుగా ఉదయం నుంచి రాత్రి 11గంటల సమయానికి గాని వారి ఇంటి దగ్గరనే ఫైనాన్స్ వారు గుంపులు గుంపులుగా ఉంచుకోవడం వారిని అవమానసభ్యకరంగా మాట్లాడడం పలు ప్రైవేట్ ఫైనాన్సో వయసు లేకున్నా వారికి ఏదో ఒక రూపంగా చిత్రీకరించి వారికి మాయ మాటలు ద్వారా జి.కొట్టాల గ్రామంలో ఒక మహిళ రాధమ్మ అనే మోసపూరితమైన నయవంచకురాల చేతిలో ఫైనాన్స్ సంబంధించినటువంటి ఏజెంట్లు కుమ్మక్కై దళిత కుటుంబాలకు బిసి కుటుంబాలకు చెందిన దాదాపుగా 30కుటుంబాలు రోధిస్తూ పలు సమస్యలను సిపిఐ పార్టీ దృష్టికి తెచ్చారు. అధిక వడ్డీల కారణంగా సర్వం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు మండలంలో అలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పోలీసు వ్యవస్థ, తహశీల్దార్ గ్రామాలలో వెంటనే పర్యటించి ఫైనాన్స్ సంస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీఐగా కోరారు. ఒకవేళ ఈ కుటుంబాలలో ఏదైనా ప్రాణనష్టం కలిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వ అధికారుల పోలీసు అధికారులే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ,జి.కొట్టాల శాఖ కార్యదర్శి ఆటో సూర్యనారాయణ, నూర్, మహమ్మద్. **బాధితులు పేర్లు :** పెద్దక్క, భవాని, సరోజ, ఆదిలక్ష్మి, రంగమ్మ, అంజనమ్మ, చౌడమ్మ ,రామాంజనమ్మ ,ఓబులమ్మ, దుర్గమ్మ ,సునీత, రేణుకమ్మ, కృష్ణమ్మ, దేవాతి, దేవక్క ,సువర్ణ తదితరులు ఉన్నారు.

# వర్సిటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - బ్యూరో అనంతపురం : ఎస్.కె.యూనివర్సిటీలో డిపార్ట్మెంట్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని యూనివర్సిటీలో ఉన్నటువంటి క్యాంటీన్, షాప్‌లను టెండర్లను ఏర్పాటు చేయాలని ఎస్కేయూ రిజిస్టర్ రమేష్ బాబుకి వివిధ డిమాండులతో కూడిన వినతి పత్రం ఐక్య విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్కేయూ యూనియన్ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రమణయ్య, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు హేమంత్ కుమార్‌లు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీలో పీజీ, పీహెచ్‌డి చదివే విద్యార్థులకు భోజనం చేయాలంటే హాస్టల్లో వసతులు సరిగా లేవని బయట నుంచి తినే ప్లేట్‌లతో సహా విద్యార్థులే వంట తీసుకునే పోయే పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి పరిస్థితికి కారణం వర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యమేనని వారు ఆరోపించారు. యూనివర్సిటీ డిపార్ట్మెంట్లో మౌలిక సదుపాయాల మెరుగు పరిచేందుకు తగినంత నిధులను కేటాయించాలని డిమాండు చేశారు. వర్సిటీ ఆవరణలో జన్మభూమి క్యాంటీన్, యూనివర్సిటీ పరిధిలో ఉన్న షాపుల టెండరు కాలం ముగిసి 40రోజులు పూర్తి అవుతున్నప్పటికీ రీటెండర్ల కోసం నోటిఫికేషన్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, శ్రీను నాయక్, సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ, ఆర్థికాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - తాడిపత్రి : ఆంధ్రప్రదేశ్ మాలల సంక్షేమ, ఆర్థికాభివృద్ధే లక్ష్యం అని ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ కార్యాలయంలో తాడిపత్రికి చెందిన టీడీపీ నాయకురాలు ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్‌గా కొంకరి కమలమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొంకరి కమలమ్మ మాట్లాడుతూ టీడీపీలో కార్యకర్తగా, నాయకురాలుగా తాను చేసిన కష్టాన్ని గుర్తించి డైరెక్టర్ హోదాలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నార్పల : జిల్లాలో అకాల వర్షాలు కురిసి, పిడుగులు పడే అవకాశం ఉందని ఎ.పి. విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొన్న నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ముఖ్యంగా పిడుగులు పడే అవకాశ మున్న పొలాల్లో పని చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు. విద్యుత్ వ్యవసాయ శాఖల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ఎక్కడ ఎలాంటి నష్టం జాగ్రత్త పడాలని సూచించారు.

## ఏడు నుంచి ఇంటర్ ప్రవేశాలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండల కేంద్రమైన బొమ్మనహాళ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 2025-26 సంవత్సరానికి తిరిగి కళాశాలప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ మోహన్ కుమార్ గురువారం తెలిపారు. ఇంటర్ తొలి సంవత్సరానికి సంబంధించి ఈ నెల 7వ తేదీ నుంచి ప్రవేశాలు ప్రారంభమవుతాయని చెప్పారు. పదో తరగతి ధ్రువ పత్రాలపై బైపీసీ, ఎంపీసీ, సీఈసీ ఎం బైపీసీగ్రూపుల్లో ప్రవే శాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పదవ తరగతి వాసైన విద్యార్థులు ఆధార్ కార్డు పదవ తరగతి హాల్ టికెట్ ఫొటోస్‌తో కళాశాలకు సంప్రదించగలరని కోరారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో తరగతులు ప్రారంభమైనవి విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనము, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రికార్డ్స్ పోటీ పరీక్షలకు సరిపడా మెటీరియల్స్ అందించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించి, తిరిగి వేసవి సెలవులు అనంతరం జూన్ 2న ప్రారంభము వుతాయని తెలిపారు.

## మండల వైసీపీ ఉపాధ్యక్షులుగా రఘునాథ్ రెడ్డి నియామకం

విశాలాంధ్ర - గుత్తి : మండల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులుగా తురకపల్లి పంచాయతీ పరిధిలోని నేమతాబాద్ గ్రామానికి చెందిన రాజు గారి రఘునాథరెడ్డిని నియమించినట్లు గురువారం వైసిపి పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడినందుకు గుత్తి మండల ఉపాధ్యక్షు లుగా నన్ను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామ రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి కి,జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## హార్టికల్చరల్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శింగనమల : సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్ సమీపంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్, గోపాల్ యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడుగోపాల్ కృష్ణ, చంద్రశేఖర యాదవ్‌లు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగిందని, జిల్లాను హార్టికల్చర్ హబ్‌కు విస్తృతంగా నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ నెల 8వ తారీఖున జిల్లాకేంద్రములోని జడ్పీ హాల్ నందు జరిగే రాష్ట్రస్థాయి హార్టికల్చరల్ సధస్సుజరుగుతుందని జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణుడు యాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి చంద్రశేఖర యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - అనంతపురం : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి 2025-26వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా మరియు కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిర ఆస్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిరమైన ఆస్తుల ఏర్పాటుకు ఒక వరంలాంటిదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈరోజు, రేపు అనంతపురం జిల్లాలో బలమైన గాలులు, ఉరుములు, మెరుపులు, వర్షం వచ్చే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో అనంత వైద్య కళాశాల

విశాలాంధ్ర - అనంతపురం : అనంతపురం వైద్య కళాశాల అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ అటు విద్యార్థులకు విద్యా బోధనలు పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ల యొక్క తోడ్పాటు అయితేనేమి ,యూజీ మరియు పీజీ విద్యార్థులను అభివృద్ధి, నాలెడ్జ్ సముపార్జన దిశగా ఇక్కడ అధ్యాపకులు, ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు కొనసాగపడుతున్నాయి. దీంట్లో భాగంగా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ మొరాలిటీ మీటింగ్ అని రెండు మీటింగ్స్‌ను ప్రతి నెల మూడవ నాలుగో గురువారము క్రమం తప్పకుండా గత 14నెలల నుంచి ఇక్కడ నిర్వర్తించడం జరుగుతోంది. ఈ మాటాలిటీ మీటింగ్లో అనంతపురం వైద్యశాలలో గత నెల చనిపోయిన వారిలో ముగ్గురు పేషంట్ల వ్యాధి,వైద్యం గురించి కులం కుశంగా వాళ్ళ వ్యాధి గురించి చర్చించారు. ఈ సమావేశాలలో పేషెంట్లకు మనం ఇచ్చిన వైద్యము సరిగా జరిగిందా లేదా ఇంకా మెరుగైన వైద్యం ఇచ్చి ఉంటే బతికి ఉండేవారా, లేకపోతే మెరుగైన వైద్య సంస్థలకు పంపించి ఉంటే బతికేవార అని ఆలోచించి, ఇంకా ఏవిధమైన విధి విధానాలు మనము ఇంప్రూవ్ చేసుకుంటే ఈ పేషెంట్ బతకవచ్చు అనే విషయాలను కూలంకుషంగా చర్చించి అందరూ ఒక ఏకాభిప్రాయానికి వస్తారు. దీని ఫలితంగా భవిష్యత్తులో ఇటువంటి జబ్బులు ఉన్న పేషెంట్లు మన హాస్పిటల్‌కు మన కళాశాలకు వచ్చినప్పుడు ఏవిధమైన వైద్యం అందించాలని దశ దిశ మార్గ నిర్దేశకాలు కూడా ఇక్కడ మేము చర్చించడం జరుగుతోంది దీంట్లో మేము సబ్జెక్టు గురించి దోపవాదాలు చర్చలు క్రమశిక్షణ తప్పకుండా జరుగుతూ ఉంటాయి. మితిన్ద లిమిట్స్. గత సంవత్సరం నరకాలంగా ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని విద్యార్థులకు అన్ని మేలుకోలు నేర్పిస్తూ పేషెంట్ యొక్క పురోగతికి కావాల్సిన జాగ్రత్తలు మెలకువలు అన్ని చర్చించి వాళ్ళ తోడ్పాటుకు వాళ్ళ అభివృద్ధికి అదేవిధంగా కళాశాల హాస్పిటల్‌లకు పేరు తీసుకురావడానికి ఎంతో కృషిచేసి ప్రతినెలా వీటిలో యాక్టివ్ గా వీటిలో ఆక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన డాక్టర్ శంషాద్ బేగం గైనకాలజీ డాక్టర్ నవీన్ కుమార్ లను ప్రిన్సిపాల్ డాక్టర్స్ మాణిక్యరావు అభినందించి సన్మానించడం జరిగింది. వీరి ఇదే విధంగా ముందు ముందు వాళ్ళ యొక్క తోడ్పాటును కొనసాగిస్తూ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రిన్సిపాల్ గారు కోరుకున్నారు వీరితోపాటు ఈ యొక్క కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ప్రొఫెసర్లు డాక్టర్ బి శ్రీనివాస్,డాక్టర్ శరవన్ సోనియా డాక్టర్ రామస్వామి నాయక్ డాక్టర్ ఆత్మరామ్ డాక్టర్ శివ శంకర్ నాయక్ తదితరులను అభినందించారు.

## మానవత్వం చాటుకొన్న శ్రీరామ్ ఫౌండేషన్

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం విద్యుత్ శాఖ ఉద్యోగులు శ్రీరామ్ ఫౌండేషన్ సంయుక్తంగా రెండు వేరు వేరు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు గురువారం రోజున అందించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ మా వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేయాలని పట్టణానికి చెందిన శ్రీరాం ఫౌండేషన్ అనూష సంప్రదించగా వారు వారం రోజుల నుండి పూట గడవడానికి ఇబ్బందిగా ఉన్న వారిని గుర్తించి మాకు తెలిపారు. సమస్య తెలుసుకున్న వెంటనే వారికి ఇంటికి కావాల్సిన నిత్య అవసరమైన సామాగ్రిని ఇవ్వడం జరిగిందన్నారు. రాబోవు రోజులు ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలను మరెన్నో కొనసాగిస్తాం అని తెలిపారు. శ్రీరామ్ ఫౌండేషన్ వారు సేవా కార్యక్రమం చూసి స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష, డిఈ శ్రీనివాస నాయుడు. ఏఈ బాలచంద్ర ఏవో అరుణిమ విద్యుత్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణాలు రెన్యువల్ చేసుకోండి

విశాలాంధ్ర - కూడేరు : మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు యందు క్రాప్ లోన్ తీసుకున్న రైతులు ఏప్రిల్ నెల 7వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు అన్ని గ్రామాల రైతులకు క్రాప్ లోన్ రుణాలు రెన్యువల్ చేయడం జరుగుతుందని, క్రాఫ్ లోన్ తీసుకున్న రైతులు ప్రతి ఒక్కరూ పైన కనపరిచిన తేదీ లోపలగా రైతులందరూ రెన్యువల్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. సకాలంలో రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్,ఇన్పుట్ సబ్సిడీ ఇలాంటివి ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను మీరు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు, మీకు కేటాయించిన తేదీలలో రెన్యువల్ తప్పక రైతులు చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ విలేకరులకు తెలిపారు.రెన్యువల్ చేయించుకోవడం కోసం బ్యాంకుకు వచ్చే రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, వన్ బి అడంగల్ వర్జినల్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో వీటిని తప్పకుండా రైతులు వెంట తీసుకుని రావాలని ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ రైతులను కోరారు.

## సర్మస్ హుసేనీ స్వామి దర్గాలో ఫతేహాలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మస్ హుసేనీ స్వామి దర్గాలో గురువారం భక్తులు దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. గురువారం స్వామివారం కావడంతో భక్తులు స్వామి దర్శనార్థం ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామి దర్శనానికి బారుతు తీరారు. దర్గా పెద్దలు ఉదయం స్వామివారి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గా ఆవరణంలో కందురీలు చేశారు.

## హంద్రీనీవా కాలువను వెడల్పు చేయాలి

విశాలాంధ్ర - గుంతకల్ : హంద్రీనీవా కాల్వను వెడల్పు చేయాలని పదివేల క్యూసెక్కులతో నీటిని నింపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్వో రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. హంద్రీనీవా కాల్వను వెడల్పు చేసి, పదివేల క్యూసెక్కులతో నిటిని నింపాలన్నారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కొరకు జీవో నెంబర్‌ను 404,405 రద్దు చేయాలని, అలా చేయకపోతే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కన్న, ఎం రాజశేఖర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అందత్వ నివారణపై అవగాహన



విశాలాంధ్ర - యాడికి : ఈనెల 1నుండి 7వరకు జరుగుతున్న జాతీయ అంధత్వ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వేములపాడు, కమలపాడు గ్రామాల్లో గురువారం తాడిపత్రి డివిజన్ నేత్ర వైద్య అధికారి మధుసూదన రాజు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు వ్కెద్య పరీక్షలు చేయించారు. శుక్లాలు, దృష్టి లోపం తదితర కంటి జబ్బుల నుంచి కంటి దృష్టిని కాపాడడం కోసం ప్రభుత్వం అందిస్తోన్న సహాయ, సహకారం ప్రవేశ పెడుతున్న పథకాల గురించి వివరించారు. పిమ్మట పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్లకు కొందరిని ఎంపిక చేసి అనంతపురము శారదా నగర్‌లో ప్రతి నెలా జరుగుతున్న ఉచిత ఆపరేషన్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ్, పాఠశాల హెచ్ ఎం, గాయత్రి, మల్లికార్జున తదితర టీచర్లు ఉన్నారు.

## పిడుగు పాటుకు మహిళ మృతి

విశాలాంధ్ర - గుంతకల్ : మండలంలోని కదిరిపల్లి గ్రామంలో పిడుగు పడి మహిళ మృతి చెందిందని తహశీల్దార్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ, రోజువారి వ్యవసాయ కూలీ పనులకు పోతూ, అదే క్రమంలో గురువారం వ్యవసాయ కూలి పనులు చేస్తుండగా పిడుగు పాటుకు మరణించింది. బుట్ట వెంకటరమణ భార్య బుట్ట ఇంద్రజ (23) ఈమెకు ఒక కూతురు సంతానం ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025



# హంద్రీనీవా జలాలతో రైతులను ఆదుకోండి

- కరువు జిల్లాను వదిలి కుప్పానికి హంద్రీనీవా జలాలు
- పిల్లకాలువలతో సాగు,తాగునీరు అందించండి
- టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు న్యాయం చేయండి
- సమావేశంలో సీపీఐ కార్యదర్శి వేమయ్య వెల్లడి

**విశాలాంధ్ర - లేపాక్షి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరువు ప్రాంతానికి సాగు తాగు నీరు అందించి ఆదుకోవడమే కాకుండా పిల్ల కాలువలతో పంటల సాగుకు చర్యలు చేపడతామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు కరువు జిల్లా శ్రీసత్యసాయిని వదిలి స్వంత నియోజకవర్గం అయిన కుప్పంకు నీటిని తరలించడం ఏమిటని జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యయాదవ్ మండిపడ్డారు. గురువారం సాయంత్రం సిపిఐ కార్యదర్శి శివప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వేమయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా నీటిని సాగుకు వదులకుపోగా కాలువ లైనింగ్ పనులు సిమెంట్ ర్యాంపులు ఏర్పాటు చేయాలని రూ.3 వేలు కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన మాటల్లో పొంతన లేదన్నారు. అభివృద్ధికి సిపిఐ పార్టీ అడ్డం కాదని, పనులు ఎప్పుడు చేస్తారో ఎప్పుడు ముగిస్తారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. కరువు జిల్లా అయిన సత్యసాయిలో రూ2.60 లక్షల ఎకరాలకు సాగునీరు. తాగునీరు ఎప్పడిస్తారో చెప్పాలని అంతేకాకుండా చెరువులు నదులు కుంటలకు నీటిని పంపాలని డిమాండ్ చేసారు. అయితే గతనెల మార్చి 8న పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నా విజయవంతమైందని రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షలతో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారన్నారు. అయితే పేదలకు నిర్మించే ఇంటికి నాణ్యమైన ఇసుక, ఇనుమును అందించాన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70-80 శాతం పూర్తి అయిన ఇళ్లను కూడా పూర్తి చేయాలన్నారు. టిడ్కో లబ్దిదారుల పరిస్థితి చాలా ఇబ్బందిగా వుందని, 2014లో రూ.25 వేల నుంచి రూ.50 వేలు అప్పులు చేసి తిప్పలు పడుతున్న లబ్దిదారులు ప్రస్తుతం వారికి బ్యాంకులో తెచ్చిన అప్పుల నుండి డిమాండ్ నోటీసులు వస్తున్నాయని, వారికి "న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. టిడ్కో ఇళ్లతో పాటు గ్రామీణా ప్రాంతాలలో ఇళ్లులేని పేదలకు వెంటనే ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టక పోతే లబ్దిదారులతో కలిసి రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్కుమార్, సహాయ కార్యదర్శి గౌతమ్కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీకాట్ మిల్లును యధావిధిగా కొనసాగించాలి

**విశాలాంధ్ర - హిందూపురం :** గురువారం విజయవాడ నందు రాష్ట్ర లేబర్ కమిషనర్కు బీకాట్ మిల్లును యధా విధంగా కొనసాగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐటీయూసీ సత్యసాయి జిల్లా కోశాధికారి డి.బాబు, మిల్లు అధ్యక్షులు గంగాధరప్ప, ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు జీనోపాధిగా మారి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమను మూసివేయడం తగదని, కార్మిక చట్టాలను అనుసరించి కార్మికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని, మిల్లు పై ప్రత్యక్షంగా పరోక్షంగా 2000 మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, పరిశ్రమను మూసి వేయకుండా కొనసాగించాలన్నారు. మిల్లుపై లేబర్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ, కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టబద్ధంగా వ్యవహరించి కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమయదా విధంగా కొనసాగాలని ఏఐటియూసి నాయకులు లేబర్ కమిషనర్ ను కోరారు.

## తూతూ మంత్రంగా కేసులు నమోదు

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

**విశాలాంధ్ర - అమడగూరు :** మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మీదేవి బుధవారం రోజున తనకు జరిగిన అన్యాయంపై శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల వద్ద వినతి పత్రాలను అందజేసి, ధర్నా నిర్వహించిన బాధితురాలిని, వారి కుటుంబ సభ్యులను గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి డి.ఆంజనేయులు, మహిళా సమైక్య నాయకురాలు రత్నా భాయ్, ఒడిసి మండల కార్యదర్శి చలపతి, రమణలు బాధితురాలికి జరిగిన అన్యాయంపై ఆమెను,వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు పట్ల పోలీసులు తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసి, గాలికి వదిలేస్తున్నారని బాధితురాలికి జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ జరిపించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## అమ్మాయి ఆచూకీ తెలపండి

**విశాలాంధ్ర- ధర్మవరం :** పట్టణంలోని బెస్తవీధిలో గల 19సంవత్సరాలు వయసుగల బెస్త జాహ్నవి ఈనెల రెండవ తేదీ ఉదయం 10 గంటల నుంచి కనపడుటలేదని, అమ్మాయి ఆచూకీ తెలిసినవారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని అందించాలని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీన తన స్నేహితురాలు ఇంటికి వెళ్లిన అమ్మాయి తిరిగి ఇంటికి రాలేదని తల్లి బెస్త రాజేశ్వరి తెలపడం జరిగిందన్నారు. కావున తల్లి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అక్క మీద తమ్ముడు హత్యాయత్నం

**విశాలాంధ్ర-నల్లమాడ:** మండలపరిధిలోని కురుమాల గ్రామంలో గురువారం అక్కమీద తమ్ముడు హత్యాయత్నం సంఘటన చోటు చేసుకుంది. నరేంద్ర రెడ్డి, బంధువులు తెలిపిన వివరాలు మేరకు అదే గ్రామానికి చెందిన నేసే లక్ష్మి దేవి, తమ్ముడు రామచంద్రలు కురుమాల గ్రామానికి చెందిన వారు రామచంద్ర అన్న వెంకట్రాముడు పెద్ద కర్మ వుండటంతో గ్రామానికి చేరుకున్నారు. రామచంద్ర లక్ష్మీ దేవికి డబ్బులు బాకీ వున్నందున అప్పు అడిగినందుకు తమ్ముడు ఆగ్రహించి. కత్తితో విసక్షానా రహితంగా కత్తితో పొడిచినట్లు తెలిపారు. క్షతగాత్రులైన లక్ష్మి దేవుని కదిరి ప్రభుత్వానికి తరలించినట్లు తెలిపారు. ముద్దాయిని అదుపులో తీసుకుని విచారించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించండి

**విశాలాంధ్ర - తనకల్లు :** మండలంలో ఎస్సీలు అధికంగా ఉన్నారని వారికి స్మశాన వాటిక లకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని స్థానిక తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్ గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకల్లు మండలంలో ఎస్సీ కాలనీలు అధికంగా ఉండడంతోపాటు ఎస్సీ కులముకు చెందిన వారు ప్రతి గ్రామములోనూ ఉన్నారని మండలంలోని అన్ని గ్రామాలలో ఎస్సీలకు స్మశాన వాటికకు అనువైనటువంటి, ప్రభుత్వ స్థలాలను కేటాయించాలన్నారు. గుట్ట ప్రాంతం కాకుండా అనువైనటువంటి గ్రామ సమీపములలో ప్రభుత్వ భూమిని గుర్తించి వాటిని స్మశాన వాటికకు కేటాయించి అందులకు హద్దులను వేయించాలని ఉన్నతాధికారాల ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే స్మశాన వాటికలకు స్థలాలను కేటాయించాలన్నారు.

## ఉపాధి హామీ ఏపీవోగా మంజుల బాధ్యతలు

**విశాలాంధ్ర - నంబులపూలకుంట :** స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఎపివోగా మంజుల బాధ్యతలు చేపట్టారు. గతంలో నల్లచెరువు ఎపివోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆమె తెలిపారు. పథకం అమలులో భాగంగా ప్రతి వేతనదారునికి వంద రోజులు పని కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కార్యాలయంలోని ఉపాధి హామీ సిబ్బంది నూతన ఎపివోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఇక్కడ విధులు నిర్వహించే ఏపీవో చంద్రశేఖర్ బదిలీపై గాండ్లపెంట వెళ్లారు.

## గోరంట్ల వారపు సంత వేలం

**విశాలాంధ్ర - గోరంట్ల :** గోరంట్ల గ్రామ పంచాయతీ కార్యలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట కార్యక్రమంలో వారపు కూరగాయల మార్కెట్కు సంబంధించి రుషభ దేవుడు 2025-26కు సంబంధించి 23లక్షల 22 వేలకు పాడారు,గత ఏడాది 22 లక్షల 3వేలకు 8నెలలకు పాడారు. స్టాండ్ ఫీజు, ఒక జే ఆర్ వై రూముకు వేలం వాయిదా పడింది, ఆరు జే ఆర్ వై రూములకు సంబంధించిన వేలం పాటలు పూర్తి చేశారు. స్టాండ్ ఫీజుకు సంబంధించి వేలం పాటలు మళ్ళీ ప్రకటిస్తామని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ

**విశాలాంధ్ర - పెనుకొండ :** పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో గురువారం కియా అనుసంధాన సంస్థ అయినటువంటి యునైటెడ్ డెవలప్మెంట్ సంస్థ వారు చెక్ డ్యాం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, మరియు ఎక్స్ ఎంపీపీ జిసి వెంకటరాముడు మునిమడుగు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# వరి పంటలో తెల్ల కంకులు అధికం

### దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

**విశాలాంధ్ర - ధర్మవరం :** ధర్మవరం డివిజన్ పరిధిలో వరి పంటకు కాండం తొలిచూపు ఆశించి కంకులన్నీ కూడా తెల్లగా మారుతున్నాయని డివిజన్ పరిధిలోని రైతన్నలు తమ బాధను, ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలోని పలు గ్రామాలలో రైతన్నలు వరి పంట వేయడం జరిగింది. కానీ దిగుబడి తెల్ల కంకులు రావడంతో పూర్తిగా తగ్గే అవకాశం ఉందన్న భయాందోళనలు వెన్నంటుతున్నాయి. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు వెలవెలలాడుతున్నారు. పలు మండలాలలో రైతులు వ్యవసాయ బోర్లు, చెరువుల కింద వరి పంట సాగు చేయడం జరిగింది. కానీ ఈ పంట కంకి పోయి గింజలు పట్టే దశలో ఉండడంతో, రైతన్నల ఆశలు అడియాసలు కావడం జరిగింది. రైతన్నలు తెలిపిన విధంగా ఎకరాకు 35 నుండి 40 బస్తాలు పంట సరిగా పండితే వస్తుంది. కానీ ఎకరాకు పది బస్తాలు కూడా రావు అని రైతన్నలు బాధని వ్యక్తం చేస్తున్నారు. ఈ వరి పంటలో తెల్ల కంకులు రావడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు తెలుపుతున్నారు. లక్షల రూపాయల్లో పెట్టుబడి పెట్టి ఆశించినంతలో ఎకరాల్లో పంట వేస్తే ఓవైపు విద్యుత్ కోతలు మరోవైపు పంటకు తెగుళ్లు ఆశించడంతో పంట దిగుబడి తగ్గుతోందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా డివిజన్ పరిధిలోని పలు క్రిమిసంహారక మందులన్నింటినీ వినియోగించినా కూడా ఫలితం లేదని, డూప్లికేట్ మందులు కూడా రావడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతన్నలు. వ్యవసాయ అధికారులు గానీ శాస్త్రవేత్తలుగాను క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, రైతన్నలకు తగు సూచనలు ఇవ్వాలని రైతన్నలు కోరుతున్నారు.

# భూసేకరణ పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**విశాలాంధ్ర - పుట్టపర్తి:** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342, ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 క్రింద ఎడపల్లి, కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్లో ఉన్నాయని, ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు పనులు త్వరితగతినపూర్తి చేయాలని ఆదేశించారు. కూటగుళ్ల ఆర్ఓబి,716- జిబి గోరంట్ల-కొత్తపల్లి, గోరంట్ల- హిందూపురం ప్యాకేజీ నెంబర్ 42 పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే.మల్లికార్జునరావు, బి.నాగరాజు, ఎల్ సుజాత, గిడ్డయ్య, చిలమత్తూరు డిటి, జగన్నాథ, ఓడిసి, బుక్కపట్నం, కదిరి ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరులో బీసీలు బలి

**విశాలాంధ్ర- పుట్టపర్తి :** రాజకీయ ఆధిపత్య పోరు కోసం బీసీలను బలి పశువులుగా మారుస్తున్నారని రాయలసీమ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం సాయి ఆరామంలో బిసి నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీలు ఎక్కడ ఎవరి ఆస్తులను, భూములను కబ్జా చేయలేదని అగ్రకులాల వాళ్లు కబ్జాలు దౌర్జన్యాలకు పాల్పడుతూ బీసీల ప్రాణాలు తీస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కర్నూలు జిల్లా నుంచి చిత్తూరు జిల్లా పుంగనూరు వరకు బీసీలు ఎంతోమంది దారుణ హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో కురుబ లింగమయ్య ఓపార్టీకి కార్యకర్తగా ఉన్నాడని కొందరు వ్యక్తులు ఆయనపై మూకుమ్మడిగా దాడి చేసి దారుణంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై దాడులు మానుకోకపోతే వైసీపీకి పట్టిన గతే అధికార పార్టీకి తప్పదని హెచ్చరించారు. లింగమయ్య హత్య ఘటనపై మాజీ మంత్రి పరిటాల సునీత, ప్రస్తుత మంత్రి సవిత సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలు కతీతంగా కురుబలు బోయలు ఏకమైతే రాయలసీమలో ఇటువంటి దాడులకు ఉసిగొల్పుతున్న రాజకీయ పార్టీ నేతలకు శాశ్వతంగా సమాధి కడతామని హెచ్చరించారు. పోలీసులను నిష్పక్షపాతంగా ఈ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లింగమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి వెంకటరాముడు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు హెచ్చరికలు

**విశాలాంధ్ర - ధర్మవరం :** పట్టణంలోని వైయస్సార్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, ఎల్-1, ఎల్-2, ఎల్ -3, ఎల్ -4 కాలనీలలో టూ టౌన్ సీఐ రెడ్డప్ప కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో ఉండే రౌడీషీటర్లకు అనుమానితులకు గట్టిగా హెచ్చరికలు సీఐ జారీ చేశారు. అనంతరం ప్రతి ఇంట ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇళ్లల్లో మారణాయుధాలు, బాంబులు, ఇతరత్రా ఆయుధాలు ఏమైనా ఉన్నాయా? అన్న అనుమానంతో క్షుణ్ణంగా పరిశీలించారు. కాలనీలో ప్రజలంతా కూడా చట్టపరంగా జీవించాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా అగుపడితే స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సచివాలయాలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వగలిగితే, వారు మా టేషన్కు సమాచారాన్ని అందిస్తారని తెలిపారు. ప్రజలందరూ కూడా ఐక్యమత్యంతో ఉంటూ, చట్ట పరిధిలో జీవించేలా అందరూ అలవర్చుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు చేసిన, ప్రోత్సహించిన, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**విశాలాంధ్ర - కదిరి :** పట్టణంలోని పలువురు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ డిఎస్పి శివన్నారాయణ స్వామి కౌన్సిలింగ్ ఇచ్చారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో 26మంది రౌడీ షీటర్లను పిలిపించి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకుపాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. క్షణిక ఆవేశానికి గురై చట్ట వ్యతిరేక పనులు చేసి సమాజంలో మీతో పాటు కుటుంబ సభ్యులు అప్రతిష్ట పాలు కాకుండా సమాజంలో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి,ఎస్ ఐ బాబ్జాన్ పాల్గొన్నారు.

## నేడు సంత మార్కెట్, బస్టాండ్ల వేలం

**విశాలాంధ్ర-రొళ్ల:** మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న సంత మార్కెట్ బస్టాండ్ వేలం శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఈ.ఓ. ఆర్.డి బాబురావు తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## చలో విజయవాడకు అనుమతి ఇవ్వండి

**విశాలాంధ్ర - ధర్మవరం :** చలో విజయవాడ కార్యక్రమంకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, కో కన్వీనర్ టి.అయుబ్ ఖాన్ , కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏం.బాబు, ముకుంద, లక్ష్మి ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆప్కాస్ పద్ధతిని రద్దు చేసి, కాంట్రాక్టు విధానం అమలు చేయాలనే ఆలోచనలను విరమించుకోవాలని, అలాకాని పక్షంలో కార్మికులకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న కార్మికులు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులకు వినతి పత్రం ఇవ్వడంకోసం. విజయవాడ వెళ్లడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్కు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, ప్రసాద్ ,ఓబులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లేక రోడ్డుపైనే వర్షపు నీరు

**విశాలాంధ్ర - అమరాపురం :** మండల పరిధిలోని గుణేహళ్లి గ్రామంలో శ్రీ బండి వీర నాగమ్మ దేవస్థానము ముందు సీసీ రోడ్డుకు ఏర్పాటుచేసిన డ్రైనేజ్ మరమ్మత్తు చేయకపోవడంతో రోడ్డుపై బుధవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి నీరు నిలిచినట్లు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దగా వర్షం కురిస్తే ప్రజలు రోడ్డుపై నడవలేని పరిస్థితి నెలకొంటుందని ఇదే రోడ్డుపై అంగన్వాడి సెంటర్ కు మరియు పాఠశాలకు విద్యార్థులు వెళ్లాల్సి ఉందనివారు పేర్కొన్నారు. వీరజ్జనపల్లి, తంబాలహట్టి,నాచేపల్లి ప్రాంతాలకు ఇదే రోడ్డుపై వెళ్లాల్సి ఉందని సంబంధిత అధికారులు ప్రత్యేక చర్య తీసుకుని మరమత్తు పనులు చేసి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మండల పరిషత్ గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసిన మరమత్తు పనులు చేపట్టలేదని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామిలు స్పందించి న్యాయం చేయాలని విన్నవిస్తున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

## సైన్స్ గ్రూపులకు దరఖాస్తులు ఆహ్వానం

**విశాలాంధ్ర - అగళి :** స్థానిక కెజిఎ గుప్తా జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి సైన్స్ గ్రూపులు ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘురాం తెలిపారు. బైపీసీ,ఎంపీసీ, ఎంఐసి కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. అడ్మిషన్ కొరకు ఈనెల 7నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులకు అనుగుణంగా కొత్త భవనం కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు.

## ఆరుగురు జూదరులు అరెస్ట్

**విశాలాంధ్ర - ధర్మవరం :** పట్టణంలోని గాంధీనగర్ రైల్వే కింద వంతెన సమీపంలో బుధవారం రాత్రి జూదమాడుతున్న ఆరుగురును అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని వన్టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. అనంతరం వారి వద్ద నుంచి రూ.5,240 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పేకాట, మట్కా, జూదం లాంటివి చట్టపరమైనవి కావని, ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోపెయంగా ఉంచుతామని తెలిపారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటి ఎంపిక

**విశాలాంధ్ర - ధర్మవరం :** ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన కమిటీని సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. ధర్మవరం కోర్టులోనున్న బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కమిటీని ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయవాదులు డీఎల్ఎన్ మూర్తి, కెసి చంద్రమౌళిలు పోటీపడ్డారు. సీనియర్ న్యాయవాదులు వారిద్దరి మధ్య ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 67 ఓట్లు పోలవగా డీఎల్ఎన్ మూర్తికి 36 ఓట్లు పడగా కెసి చంద్రమౌళికి 31 ఓట్లు వచ్చాయి. దీంతో 5ఓట్ల మెజారిటీతో డీఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారరు. అనంతరం నూతన కమిటీని సీనియర్ న్యాయవాదులు ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంఏ ఖరీమ్, ప్రధాన కార్యదర్శిగా డీఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడుగా నూర్ మహమ్మద్, సహాయ కార్యదర్శిగా బాలసుందరి, కోశాధికారిగా అబ్దుల్ సాబ్, కమిటీ సభ్యులుగా కెఎం రేష్మ, శివకుమార్, మోహన్ ప్రసాద్, నరసింహ మూర్తి, పెద్దన్న, బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్, మణికంఠలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు ఖరీమ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారా నికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి డీఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏడాదిపాటు న్యూస్ పేపర్, తాగునీటి వసతిని బార్ అసోసియేషన్కి ఉచితంగా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## సలహాలు పాటించి దిగుబడులు పొందండి

**విశాలాంధ్ర - ఓడిసి రూరల్ :** రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలను పాటిస్తూ పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారుల బృందం రైతులకు సూచించారు, గురువారం జరికుంటపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారుల బృందం పరిశీలించారు, ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ఏపి ఎస్ ఓ పి సి ఏ ఎవల్యూటర్ వెంకటేష్, ఓ డి సి మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్, నల్లమాడ వ్యవసాయ అధికారి శంకర్ నాయక్లు మాట్లాడుతూ రైతులు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను ,రసాయన ఎరువులు మరియు పురుగుల మందులను వ్యవసాయ అధికారుల సిఫారసు మేరకే వాడాలని రైతులకు సూచించారు, పురుగుల మందుల అవశేషాల పరీక్ష నిమిత్తం విత్తన నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించారు, రైతులు సాగుచేసిన పంటలపై ఏవైనా వ్యాధి లు సోకినట్లు రైతులు గమనిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసి వాటికి అవసరమైన పిచికారి మందులను వాడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ శ్రావణి, నల్లమాడ మండల వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల సమాఖ్య ఎఫ్ పి ఓ ఈశ్వర్, వ్యవసాయ సిబ్బంది గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర - ధర్మవరం :** మే నెలలో నిర్వహించబోయే బ్రహ్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉభయ దాతలు, సేవాకర్తలు, తదితర ప్రముఖుల నడుమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తేరు పండుగతో పాటు మిగిలిన కార్యక్రమాల వివరాలతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే10వ తేదీన రథోత్సవ వేడుకలు ఉంటాయని, ఈ సమావేశంలో పాల్గొన్న వారి సలహాలు సూచనలు కూడా స్వీకరించారు. బ్రహ్మోత్సవాల వేడుకలకు తగిన ఏర్పాట్లు, పాటించాల్సిన విధి విధానాలు, ఆనవాయితీగా ఆగమ శాస్త్రం ప్రకారం పూజా కార్యక్రమాలు తదితర వాటి గూర్చి కూడా సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు.బ్రహ్మోత్సవ వేడుకలకు దాతల యొక్క సహాయ సహకారములు కూడా కావాలని సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. అర్చకులు కూడా ఈ వేడుకల విషయంలో సలహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్త పాలెం హరి ప్రసాద్, జింక రామాంజనేయులు, తలారి వరప్రసాద్, శ్యామ్ కుమార్,పోరాళ్ల పుల్లయ్య, బండ్లపల్లి రంగనాథ్, తేరు ఏమంటసేవా కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు,తేరు సేవాకర్తలు, గజనాన్యం పట్టుసాలే సంఘం, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 04, ఏప్రిల్ 2025

## ఆలయం విషయంలో

# లోగుట్టు రట్టు చేయాలి

**విశాలాంధ్ర - రాయదుర్గం :** ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలోని గుట్టు రట్టు చేయాలని బిసివైపార్టీ నియోజక వర్గ అధ్యక్షులు రాయదుర్గం హిందూ మహాగణపతి, వినాయక ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు న్యాయవాది గౌని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయదుర్గం పట్టణం కోటలో 400 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలను కదిలించిన తీరు హిందూ మనోభావాలను దెబ్బతీశాయని గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ప్రాముఖ్యం ఉన్న విగ్రహాలను కదిలించే విషయంలో ఉన్నత అధికారులకు, పట్టణ ప్రజలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు అనేక అనుమానాలకు తావిచ్చేలా ఈవో వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. 24 గంటల్లోగా ఆలయంలో జరిగిన విగ్రహాల కదలికలపై సీసీ ఫుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సమాచార హక్కు చట్టం ప్రకారం సీసీటీవీ ఫుటేజీ సేకరించి భక్తుల ముందు బహిరంగంగా విడుదల చేస్తామన్నారు .దేవుడి సేవలో నియమింపబడిన వారు భయం,భక్తి తో విధులు నిర్వహించాలి కానీ,భయం భక్తి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై మరియు విగ్రహాల చుట్టూ సీసమ్ పోసిన సమయంలో అక్కడి ఉన్న వారందరిపై చట్ట పరమయిన చర్యలు తీసుకోడానికి ఏమాత్రం వెనుకాడమని హెచ్చరించారు.ఎంతో చరిత్ర కలిగిన ప్రసన్న వెంకటరమణ స్వామి మూలవిరాట్ విగ్రహాలను తొలగిస్తున్నప్పుడు జిల్లా కమిషనర్ స్థానిక ప్రజలకు తెలియకుండా ఇటువంటి ఉదంతానికి ఒడిగట్టడాన్ని గౌని ప్రతాపరెడ్డి తీవ్రంగా ఖండించారు జిల్లా అధికారి ఈఓ ఫోను ద్వారా సమాచారం ఇచ్చిన అధికారి స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన ఆలయ ఈఓ నరసింహారెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తుల అనుమానాలకు దారి తీసిన విగ్రహాల కదలికల వ్యవహారం సీసీ ఫుటేజీల వీడియో విడుదల చేసి నిజా నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.గుప్త నిధుల కోసమే ఇలాంటి చర్యలకు ఎవరో పాల్పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం వల్లే ఈ విషయం బయటపడింది లేకపోతే ఎవరికీ తెలిపే వారే కాదని, భక్తుల అనుమానాలకు సమాధానం చెప్పాల్సిన మరియు నివృత్తి చేయవలసిన భాధ్యత ఆ సమయంలో అక్కడున్న వారందరికీ ఉందని గుర్తు చేశారు.

## రోగులకు సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి

**విశాలాంధ్ర - ధర్మవరం :** ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి ఉందని శ్రీ సత్య సాయి సేవ సమితి -2, సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 150 మందికి ఉదయం పాలు, బ్రెడ్, బిస్కెట్లను నర్సులు, డాక్టర్ల చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారములతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నేటి ఈ కార్యక్రమ సాయి సేవలో ఎక్కాల సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు దాతలుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీరికి నిర్వాహకులు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాధవి, ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి -2, పిఆర్టి వీధిలో గల సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ప్రజలందరూ కూడా దాన గుణమును అలవర్చుకోవాలని తెలిపారు. అన్ని దానముల కన్నా అన్నదానం ఎంతో శ్రేష్టమైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బదాసు భజన మందిరం సాయి సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రారాజు ఛత్రపతి శివాజీ

**విశాలాంధ్ర - గుత్తి :** పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో గురువారం పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 345వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యానికి ఎదురు లేని చక్రవర్తి గా పేరు గాంచిన శివాజీ రాజా ముఖ్యంగా నలుగురు గురువుల శిక్షణలో అత్యంత పరాక్రమవంతుడు,ధైర్య వంతుడు, మేధావి అయ్యారు. వీరి మొదటి గురువైన జిజియా బాయి చిన్నతనము నుండి చెప్పిన కథల వల్ల పరాక్రమవంతుడుగా తోటి ఆడ వారితో ఎలా మెలగాలో మొదలైన విషయాలను నెర్చుకున్నారు. రెండవ గురువు దాదాజీ ఖండాదేవ్ వద్ద రాజకీయము, యుద్ధ తంత్రము నెర్చుకున్నారు. మూడవ గురువైన తుకా రామ్ వద్ద సామాజిక సామరస్యతను నేర్చుకున్నారు. 1674లో రాయగఢ్ కోటలో శివాజీ మహారాజ్‌ను క్షత్రీయులు అందరికీ రాజుగా కీర్తి స్తూ ఛత్రపతి అనే బిరుదు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి, షైక్షా వలి, వెంకటేష్, నారాయణరెడ్డి, శామ్యూల్, చెన్నారెడ్డి, గోవిందప్ప, నారాయణ శెట్టి, దేవదాస్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ డ్రామాను ఛేదించిన పోలీసులు

**విశాలాంధ్ర - కనేకల్ :** కనేకల్ గ్రామంలో దిగవ గేరి శ్రీనివాస్ నగర్‌లో నివాసం ఉంటున్న చిక్కమ్మ అనే మహిళ అప్పు వసూలకు వేసిన ఎత్తుగడ నాటకం కనేకల్ గ్రామంలో కలకలం రేపింది. తన సొమ్ము తిరిగి అడిగినందుకు తనను కిడ్నాప్ ప్రయత్నించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పైన పోలీసులు రంగంలోకి దిగి ఆమె ఇంటి దగ్గర పలుచోట్ల పోలీసులు విచారణ చేసారు. ఇదంతా తాను కావాలనే చిక్కమ్మ వేసిన బూటకపు కిడ్నాప్ హై డ్రామా నాటకమని నిగ్గుతేలిచారు పోలీసులు. వివరాలలోకి వెళ్ళగా కనేకల్ దిగువగేరి నందు నివాసముంటున్న చాంద్ భాష అనే అతనికి చిక్కమ్మ అనే మహిళ అతనికి డబ్బు అప్పుగా ఇచ్చినది. అసలు వడ్డీ కలిపి మొత్తం మూడు లక్షలు వరకు ఇవ్వాలని చాంద్ బాషాను అడిగినది. చాంద్ బాషా ఈమెతో పాటు ఇంకా కొద్ది మందితో అప్పుచేసి తిరిగి అప్పు చెల్లించలేక అతను కనేకల్ గ్రామం వదిలి వెళ్ళిపోయాడు. అయినా చాంద్ భాష లేకపోయినా అతడి ఇంటి చుట్టూ తిరిగేది చిక్కమ్మ చివరకు తానే ఒక బూటకపు డ్రామా పథకం వేసింది. ఆమె తన ఇంటి ముందు కొన్ని క్షుద్ర పూజలుగా చేసి అందర్నీ నమ్మించి స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. తెల్లవారుజామున అందరూ ఆమె ఇంటి వద్దకు వెళ్లి చూడగా చిక్కమ్మ మహిళకు కాళ్లు చేతులు కట్టేసుకున్నట్లు చూసి స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ నాగమధు ఘటన స్థలానికి చేరుకొని ఆమెకు చేతులు కళ్ళు వేసినట్లు అప్పారు. అనంతరం వివరాలు అడగగా తను ఇచ్చిన డబ్బు అడిగినందుకు చాంద్ బాషా కుటుంబ సభ్యులు ఐదుగురు తనను కాళ్లు చేతులు కట్టేసి తనపై క్షుద్ర పూజలు చేశారని, తన ఇంట్లో దాచుకున్న మూడు లక్షల నగదును ఎత్తుకెళ్లి తనను కిడ్నాప్ కు ప్రయత్నించ్చారంటూ చిక్కమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై తీవ్రంగా పరిగణించిన సిఐ, వెంకటరమణ ,ఎస్ఐ, నాగ మధు జాగిలాలను మరియు క్లూజ్ టీమును వెంటనే పిలిపించి విచారణ జరిపారు. కొన్ని గంటల తర్వాత పోలీసులు విలేకరులతో ఈ హైడ్రామా వివరాలు తెలుపగా అప్పుగా ఇచ్చిన సొమ్మును రాబట్టేందుకు చిక్కమ్మ అనే మహిళ తానే పూజ సామాగ్రిని కొనుగోలు చేసి తానే తాడుతో కాళ్లు చేతులు కట్టుకొని క్షుద్ర పూజ కిడ్నాప్ డ్రామా నాటకం ఆడినట్లు చివరికు పోలీసులు తేల్చారు. కొన్ని గంటల పాటు పోలీసులకు తప్పుద్రోవ పట్టించి పోలీసుల విధులకు ఆటం కలిగించినందుకు ఆమెపైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయంలో శాంతి సమావేశం

**విశాలాంధ్ర - హిందూపురం :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నందు రాబోవు శ్రీరామ నవమి పండుగకు చేయబోవు, శ్రీరాముని కళ్యాణోత్సవం తోపాటు లంకాదహనం ఇతర కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుగుటకు అన్ని శాఖల వారు బాధ్యతాయుతంగా చేపట్టాలని, ఈ పండుగకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని , ఎలాంటి గొడవలు, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి లగ్నపత్రిక ఖరారు

**విశాలాంధ్ర - కూడేరు :** కూడేరు గ్రామం నందు శ్రీ సంగమేశ్వర స్వామి వారికి గురువారం లగ్న పత్రిక వ్రాసినారు. ఈ కార్యక్రమంలోపంచాంగం. శాస్త్రి గారు శివ స్వామి వ్రాస్తూ ఈ విషయాలను తెలియజేసినాడు శ్రీరామనవమి నాడు నుండి శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవములో భాగంగా ఈ నెల ఆరో తేది నుండి ఓబు నాలు ప్రారంభమై 14న వసంతాలు కార్యక్రమంతో ముగుస్తాయి అని తెలియ పరుచినారు. ఈ కార్యక్రమంలో రామగోని జయప్రకాష్ గౌడ్,బాట వెంకటేష్, బొమ్మయ్య, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్, అంకె బీమా, రాయ మ్మల లింగమయ్య, కుక్కపల్లి వెంకటయ్య,అచ్చ కోల సూరి,తప్పిడి సంగప్పలు పాల్గొన్నారు.

## అందత్వ నివారణపై అవగాహన

**విశాలాంధ్ర - యాడికి :** ఈనెల 1నుండి 7వరకు జరుగుతున్న జాతీయ అంధత్వ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వేములపాడు, కమలపాడు గ్రామాల్లో గురువారం తాడిపత్రి డివిజన్ నేత్ర వైద్య అధికారి మధుసూదన రాజు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు వైద్య పరీక్షలు చేయించారు. శుక్లాలు, దృష్టి లోపం తదితర కంటి జబ్బుల నుంచి కంటి దృష్టిని కాపాడడం కోసం ప్రభుత్వం అందిస్తోన్న సహాయ, సహకారం ప్రవేశ పెడుతున్న పథకాల గురించి వివరించారు. పిమ్మట పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కంటి ఆపరేషన్లకు కొందరిని ఎంపిక చేసి అనంతపురము శారదా నగర్‌లో ప్రతి నెలా జరుగుతున్న ఉచిత ఆపరేషన్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ్, పాఠశాల హెచ్ ఎం, గాయత్రి, మల్లికార్జున తదితర టీచర్లు ఉన్నారు.

# ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - ధర్మవరం :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్‌లో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల ఆరవ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి.నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరము శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి- ధర్మవరం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ -శ్రీ సత్యసాయి జిల్లా, పుష్పగిరి కంటి ఆసుపత్రి, కడప వారిచే నిర్వహించబడునని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలు వైద్య నిపుణులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఉచితముగా కంటి ఆపరేషన్లను కడప పుష్పగిరి కంటి ఆసిపత్రి యందు నిర్వహిస్తామని తెలిపారు. కంటి నిపుణులతో కంటికి ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని, ఆపరేషన్ ఎంపికైన వారికి భోజనము, వసతి, ఇతర సౌకర్యములు కూడా ఉచితంగా కల్పించబడునని తెలిపారు. కంటి వైద్య పరీక్షలకు వచ్చువారు ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు ,ఆధార్ కార్డు తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ శిబిరంలో చిన్న పిల్లలకు వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.

మరిన్ని వివరాలకు సాయిబాబా ఆలయ కమిటీ వారి వద్ద గాని, లక్ష్మణ్ సెల్ నెంబర్ 8074675239కు గాని సంప్రదించాలని తెలిపారు.

# ఆలయ పునఃనిర్మాణానికి విరాలాల వెల్లువ

### ధాతలు స్పందించాలని కమిటీ పలుపు

**విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు :** మండల కేంద్రంలోని కోటగడ్డలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునః నిర్మాణానికి స్థానికుల నుంచి పెద్ద సంఖ్యలో విరాలాలు వెల్లువెత్తాయి. ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పిట్టా ప్రభాకర రెడ్డి, బొడ్డు నాగరాజు, పిన్ని నరసింహ బాబు తదితరులు సంయుక్తంగా మండల కేంద్రంలో విరాలాలకై ఇంటింట సందర్శన చేశారు. చాకలి లింగప్ప కుమారులు సింగవరం కిష్ట, అంజి రూ. 75116/ వేలు, సింగవరం శ్రీనివాసులు రూ. 50116/-, గాండ్ల కనిమి చిన్న గంగులప్ప రూ. 50116/-, ఇరగమ్మ గారి అలివేలమ్మ, నాగేష్ రూ. 50116/-, కూరగాయల మార్కెట్ ఆది రూ. 25116/-, శ్రీ వీర బ్రహ్మేంద్ర జ్యూవేలర్స్ శంకరాచారి 20116/-, తలారి మద్దిలేటి డాక్టర్ మనోహర్ రూ. 10116/-, బాలగుర్రప్ప రూ. 10116/- , రెడ్డి ఎలక్ట్రికల్ నాగభూషణచారి రూ. 10116/-, లక్ష్మిపతి ఫుట్స్ వేర్ రూ. 10116/-, పారేసి అంజినేయులు, పాలమ్మ రూ. 10116/-,కంసల రామచంద్ర రూ.10116/-, ఆకుతోట రామచంద్ర రూ.10116/-, ఆలయ పునః నిర్మాణానికి తనవంతుగా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రధాన ఆలయ నిర్మాణానికి ధాతలు మరింతగా స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మిట్టపల్లి నరసింహారెడ్డి, కోటా నాగేశ్వరయ్య శెట్టి, పిన్ని నాగరాజు శెట్టి, నరేష్ కుమార్, సొదీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీకి రూ.35.3 లక్షల ఆదాయం

**విశాలాంధ్ర - గుడిబండ :** గుడిబండ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పశువుల సంతను మార్చి నెల 27వ తేదీన నిర్వహించిన వేలంపాట లో 67 లక్షల 2 వేల రూపాయలు అత్యధికంగా వేలం పాటను దీన్నేహట్టి గ్రామానికి చెందిన మల్లేష్ వేలం పాటను దక్కించుకొని. గ్రామపంచాయతీకి 48 గంటల వ్యవధిలో వేలంపాట పాడిన మొత్తాన్ని చెల్లించలేకపోవడంతో గురువారం మండల అభివృద్ధి అధికారి గంగాధర్, భూరి సర్వే డిప్యూటీ తాసిల్దార్ రాం భూపాల్ రెడ్డి, ఈఓఆర్డి నాగరాజు నాయక్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ ల ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో సీసీ గిరి గ్రామానికి చెందిన మంజునాథ్ అత్యధికంగా 35 లక్షల మూడు వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. గత మార్చి 27 వ తేదీన జరిగిన వేలం పాటలో వైకాపా టిడిపి నాయకుల మధ్య ఘర్షణ తిరగడంతో ముందస్తు జాగ్రత్తగా మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ ఆదేశాలతో గుడిబండ ఎస్సై రాజకుల్లాయప్ప, అమరాపురం ,రొల్ల, మండలాలకు చెందిన ఎస్సైలు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పశువుల సంత వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన ఎస్ఐలు వారి సిబ్బందితోపాటు వైకాపా,టిడిపి, నాయకులతోపాటు వేలంపాట డిపాజిట్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేస్తా

### వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి

**విశాలాంధ్ర - శింగనమల :** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరి సాంబశివరెడ్డికి పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండి, జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని, నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ, అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానన్నారు. ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానన్నారు.

## వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

**విశాలాంధ్ర - యాడికి :** మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గురువారం సాయివరపు కృష్ణన్న 1వ వర్ధంతి సందర్భంగా భార్య లక్ష్మీదేవి, కుమారుడు సాయివరపు నాగరాజు, కోడలు నాగలక్ష్మి, మనవడు శశిధర్ వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ

**విశాలాంధ్ర - ఆగళి :** మండల పరిధిలోని రామనపల్లి గ్రామ నివాసి ఇంజనీర్ చలపతి కుమారుని వివాహ వేడుకలు కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలో గురువారం జరిగింది ఈ వివాహ వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నవ వధువు వరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా చలపతి వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,జడ్పిటిసి ఉమేష్ మండల కన్వీనర్లు దాసిరెడ్డి కుమార్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మాజీ ఎంపీపీ నరసింహప్ప ఆర్ టి ఎస్ కో ఆర్డినేటర్ రామక్రిష్ణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.